

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 18 | మే | 2025 | పేజీలు : 17






# తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

పాడి పంటలతో వర్ధిల్లాలి

సరస్వతి మాత నుస్వామి వారిని వేడుకున్నాం

భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించాలి

పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషం

పుష్కర ఏర్పాట్లపై సంతృప్తి

ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పెద్దలకు పిండ ప్రధానం చేసిన డిప్యూటీ సీఎం బట్టి కుటుంబ సభ్యులు

సరస్వతి ఘాట్ లో పుణ్య స్నానాలాచరించిన మంత్రి కుటుంబ సభ్యులు

ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మే 17 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో వర్ధిల్లాలని సరస్వతి మాత నుస్వామి వారిని వేడుకున్నామని భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించాలని పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. శనివారం మూడో రోజు పుష్కరాల సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కుటుంబ పెద్దలకు పిండ ప్రదానం చేశారు. హెలికాప్టర్లో కాలేశ్వరం చేరుకున్న మంత్రి తుమ్మలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, భూపాలపల్లి, రామగుండం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ లతో కలిసి పుష్కర స్నానం ఆచరించి సరస్వతి మాతను దర్శించుకున్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మిగతా 2లో..





## ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్

మావోలను కోలుకోలేని దెబ్బతీసిన ములుగు పోలీసులు

28 ఆయుధాలు, 2 గ్రెనేడ్లు, 58 వేల నగదు, వందలాది తూటాలు, విప్లవ సాహిత్యం స్వాధీనం

జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా ఎస్పీ శబరిష్ పిలుపు

2 లో

## పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

సెలవు దినాలు కావడంతో భారీగా తరలివచ్చిన వాహనాలు

మహదేవపూర్ కాళేశ్వరం మధ్య ట్రాఫిక్ అంతరాయం

పరిస్థితి పై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

ట్రాఫిక్ నియంత్రణ కోసం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ సూచనలు చేసిన కలెక్టర్ ఎస్పీ



2 లో

## వాహనాలకు టోల్ గేట్ వసూలు చేయవద్దు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



## వరి రైతుల కంట కన్నీరు

వెంటాడుతున్న వర్షాలు

ఆవిరవుతున్న రైతన్న ఆశలు

పరిస్థితి అగమ్య గోచరం

కోత దశలోనే భారీ వర్షాలుమొదటి వర్షానికి నెలకొరిగిన వరి పంటలు



5 లో

నేల వాలిన వరి పంటలకు మొలకలు

దిక్కుతోచని స్థితిలో రైతులు

ఈసారి పంట చేతికందడం కష్టమే

ప్రభుత్వం ఆదుకోవాలని

రైతుల వేడుకోలు



## హ[z]రత్ సైలాని బాబా ఉర్సు జాతర కు రావాలని సీఎం ను దర్గా పీఠాధిపతులతో కలిసి ఆహ్వానించిన ఎమ్మెల్యే రేవూరి



దామెర, మే 17, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలాని బాబా దర్గాలో ప్రతి ఏటా నిర్వహించే గంధం ఉత్సవాలను మే 21వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం హైదరాబాద్ లోని దర్గా పీఠాధిపతులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి హ[z]రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ,జీరే నిగ్రానీ హ[z]రత్ హాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు పోటెత్తిన భక్తులు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి /కాళేశ్వరం మే 17 మేజర్ న్యూస్:సరస్వతి పుష్కరాలకు మూడో రోజు శనివారం భక్తులు పోటెత్తారు. శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం తరలి రావడంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్దీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె లు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులు కూలిపోవడంతో పునరుద్దరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రత్యక్ష్యంగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం.మొట్ట మొదటి పుష్కరాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను కూడా సరస్వతి పుష్కరాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఎలాంటి ఆలస్యం లేకుండా పనులన్నీ ఇప్పటి నుండే చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసుకుని గోదావరి పుష్కరాలను



విజయవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు. సరస్వతి. పుష్కరాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేకంగా ప్రార్ధించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం 11 గంటలకు. మంత్రి తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో, వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు



కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ రవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్

ములుగు, సూర్యప్రతినిధి మే 17 (మేజర్ న్యూస్): మావోయిస్టులను ములుగు జిల్లా పోలీసులు కోలుకొని విధంగా దెబ్బ కొట్టారు. పలు సంఘటనలో నిందితులుగా ఉన్న 20 మంది మావోయిస్టులను అరెస్టు చేయడంతో పాటు పలు ఆయుధాలు, విప్లవ సాహిత్యం, నగదును స్వాధీనం చేసుకున్నట్టు మలుగు జిల్లా ఎస్పీ శబరిష్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారు. ఒకేసారి 20 మంది మావోయిస్టులు అరెస్టు కావడంతో ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది. సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా, మరో 20 మంది అరెస్ట్ అయ్యారు. తెలంగాణ-చత్తీస్ ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పేరూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రే గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరుస ఎదురు దెబ్బల నేపథ్యంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్స లైట్లు సుముఖత చూపుతున్నట్టు సమాచారం. ములుగు జిల్లాలోని వెంకటా పురం వాజేడు పేరు పోలీస్ స్టేషన్ తోపాటు చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఎలిమిడి ఉస్టరు పోలీస్ స్టేషన్ పరిధిలో కర్రెగుట అటవీ ప్రాంతం ఉంది చేయడానికి మావోయిస్టులు గెరిల్లా బేస్ స్థాపించుకునేందుకు ఐఈడీలు అమర్చారు ఆదివాసులు ఇతరులు కర్రే గుట్ట అటవీ ప్రాంతానికి రావద్దని హెచ్చరిక జారీ చేశారు ఈ నేపథ్యంలో కర్రెగుటలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు మావోయిస్టు పాల్పడుతున్నారంటూ తెలియడంతో సిఆర్పిఎఫ్ కేంద్ర పోలీసులు నిర్వహించిన గాలింపులతో మావోయిస్టులు తప్పించుకొని చిన్న చిన్న గ్రూపులుగా విడిపోయి పారిపోతున్నారని సమాచారంతో ములుగు జిల్లా పోలీసులు నిఘా పటిష్టం చేయగా శుక్రవారం మధ్యాహ్నం వెంకటాపురం పోలీస్ స్టేషన్ పాలెం ప్రాజెక్టు వద్ద వాహనాల తల కిలో ఆరుగురు నిషేధం మావోయిస్టులు అరెస్టు చేయగా శనివారం వాజేడు



పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు మంది నిషేధిత మావోయిస్టులను కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగురు నిషేధం ఆవేశలను అరెస్టు చేసి వారి దగ్గర నుండి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు వారిలో డివిజన్ కమిటీ సభ్యులు ఏరియన్ కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు మొత్తం 20 మంది ఉన్నట్టు ఎస్పీ తెలిపారు. కాగా తెలంగాణ పోలీసులు నిర్వహి స్తున్న పోరు కన్నా-ఊరు మిన్న.. మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్ర మంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి. అయితే, లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారీ ఆకౌంట్లో జమ చేస్తున్నా మని ఎస్పీ శబరిష్ తెలిపారు. లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపోయి జనసేన కలవాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువు పోలీసు అధికారులు పాల్గొన్నారు. కథ కొంతమంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవడంతో వారికి వెంటనే జిల్లా ఎస్పీ శబరిష్ రివార్డులు అందజేశారు.

## వాహనాలకు టోల్ గేట్ వసులు చేయవద్దు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాలు సందర్భంగా కాలేశ్వరం కు విచ్చేసే భక్తుల వాహనాలకు టోల్ గేట్ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వాహనాల నుంచి ఎలాంటి టోల్ గేట్ వసూలు చేయవద్దని ఆయన ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరంలో టోల్ గేట్ చెల్లించవద్దని సూచించారు. వాహనాలు రద్దీ నియంత్రణకు టోల్ గేట్ రద్దు చేసినట్లు ఆయన వివరించారు.



## డిప్యూటీ సీఎం ను సన్మానించిన దండు రమేష్

మల్హార్, మే17 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల్లో రెండవ రోజు శుక్రవారం ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లను కాళేశ్వర పుష్కర ఘాట్ లో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్ ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## ఆర్థిక సాయం చేసిన కొమ్ము శ్రీకాంత్



గీసుగొండ మే17 మేజర్ న్యూస్ (సూర్య): అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన మనుగొండ గ్రామానికి చెందిన గుర్రపు రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీకాంత్ రూ.5వేల ఆర్థికసాయం పంపగా మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కునమల్ల అనిల్,పార్టీ సీనియర్ నాయకులు గాడుదుల కొమురయ్య,పేర్ల రవి,మర్రి కోటి,పేర్ల సాంబయ్య,సరికిటి రవి,కంబాల రాజమౌళి,గుర్రపు రాజమౌళి,గుర్రపు స్వామి,మండ మహేష్,పేర్ల మిథున్, పేర్ల రమేష్,పేర్ల విఘ్నేష్, కాయిత అఖిల్,నల్లబెల్లి నిష్కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ కాంగ్రెస్ మండల కమిటీ పై ఆసక్తి

**నూతన మండల అధ్యకుడి పదవి కోసం 15 మంది పోటీ**

**బీసీ క్యాండేట్ పేరు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే**

**పాత వారికే మళ్ళీ మండల అధ్యక్ష పదవి ?**

**త్వరలోనే నూతన అధ్యక్షుడు పేరు ఖరారు!**



గీసుగొండ మే 17 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ పై ఆసక్తి నెలకొంది. మండల అధ్యక్షుడు పదవి కోసం తీవ్ర స్థాయిలో పోటీ జరుగుతుంది.కష్టకాలంలో తాము పార్టీ కోసం పని చేశామని,తమకే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని పలువురు ఎమ్మెల్యే రేవూరి వద్ద తమ వాదన వినిపిస్తున్నారు.మండల అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే 15 మంది లీడర్లు దరఖాస్తు చేశారు.ఎమ్మెల్యే రేవూరి మాత్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి మండల అధ్యక్ష పదవి ఇస్తారన్న చర్చ జరుగుతుంది.ప్రస్తుతం ఉన్న మండల అధ్యక్షుడుని కొనసాగిస్తారా? లేక కొత్తవారిని తెరమీదకు తీసుకొస్తారా అనే ఆసక్తి కాంగ్రెస్ నాయకుల్లో ఉంది.నియోజకవర్గస్థాయిలో పదవి ఉండగా మండల అధ్యక్షుడు పదవి కోసం ఓ నాయకుడు పోటీపడుతున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ నాయకుల బయోడేటా మొత్తం ఎమ్మెల్యే రేవూరి పరిశీలిస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఉన్న మండల అధ్యక్షుడు పేరునే మరోసారి అధ్యక్షుడు పదవికి ఎన్నిక చేస్తానన్న ప్రచారం జరుగుతుంది. త్వరలోనే మండల అధ్యక్షుడు పేరును ఎమ్మెల్యే రేవూరి ప్రకటించనున్న నేపథ్యంలో ఆసక్తి నెలకొంది.

# మేడారం లో మాంస శుద్ధి స్లాటర్ హౌస్ ప్రారంభం

**12 లక్షలతో కాంగ్రెస్ నాయకుని విరాళంతో ఏర్పాటు**

తాడ్వాయి మే17మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం వనదేవతల ప్రాంగణంలో ప్రజలకు సుచికరమైన నాణ్యమైన మాంసాన్ని అందించాలని లక్ష్యంతో మహబూబ్ నగర్ జిల్లా కు చేందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సమ్మక్క- సారలమ్మ వనదేవతల ప్రియ భక్తుడు, కూరాకుల ఆంజనేయులు గిరిజన ముద్దు బిడ్డ 12 లక్షల విలువగల పోర్టబుల్ స్లాటర్ హౌస్ నిర్మాణం చేపట్టారు. పశువైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు 12 లక్షలతో అత్యధిక సౌకర్యాలతో నిర్మించిన ఈ కబేలా (జంతువదశాల) నిర్మించారు. మేడారంలో నిర్మించిన కబేళాతో భక్తులకు, ప్రజలకు నాణ్యమైన






మాంసం ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. మేడారంలో మాంసం విక్రయించే వ్యాపారులు సుమారు 150 వరకు ఉంటారు. భక్తుల, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మాంసం కోసం గొర్రెలు మేకలను వధించేందుకు అత్యధిక సౌకర్యాలతో స్లాటర్ హౌసును ప్రారంభించారు. అత్యాధునిక పద్ధతిలో మాంసం వ్యర్థాలు వేరు వేరుగా ఉత్పత్తి చేసే ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.అందరూ ఆరోగ్యంగా ఉండడానికి భక్తులకు స్లాటర్ హౌస్ ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ గిరీష్ పాటిల్,ఆలయ ప్రధాన పూజారి సిద్ధబోయిన అరుణ్ కుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టకూడదు

కమలాపూర్ మే 17 మేజర్ న్యూస్ సూర్య : పొలంలోనే పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల భూమి సారం తగ్గిపోతుందని (బి సి ఐ) నవ క్రాంతి ఎఫ్.పి.సి. ఎల్ క్షేత్ర సహాయకులు కంచం అనిల్ తెలిపారు. శనివారం కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికి రాగానే రైతులు మరో పంట సాగు చేసే పనుల్లో మునిగిపోతారే తప్ప పొలంలో వరి కొయ్యలకు నిప్పు అంటించడం కారణంగా ఎన్ని నష్టాలు వాటిల్లుతాయో గ్రహించరు అని అన్నారు. కొంత మంది రైతులు మాత్రం పంట పూర్తయ్యాక గ్రాసాన్ని పశువులు ఉన్న రైతులు నిలువ చేసుకుంటారని అలా చేయడం వల్ల భూమికి నష్టం కలగదు అన్నారు. రైతులు పంట అవశేషాలు భూమిలో కలియదున్నాలని సూచించారు. అలా చేయడం వల్ల నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగడం తో పాటు సుమారు ఎకరాకు టన్ను ఎరువు నేలకు అందుతుందన్నారు. తద్వారా సుమారు 5 నుంచి 10 శాతం దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. దుక్కి దున్నే సమయంలో సూపర్ పాస్పేట్ చల్లితే పంట అవశేషాలు రెండు వారాల్లో మురిగి పేషకాలుగా రూపాంతరం చెంది పంటకు సేంద్రియ ఎరువు గా మారుతుందన్నారు. దాని ద్వారా పంటలో డిఎపి వాడకం సగం వరకు తగ్గించుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా నత్రజని 4 శాతం పాస్పరస్ అదనంగా లభిస్తుందన్నారు. జింక్, మాంగనీస్,కాల్షియం, ఐరన్ వంటివి అంది పంటకు మేలు చేకూర్చడం తో



పాటు నీటి నిల్వ పెరుగుతుందన్నారు. పొలం దున్నే ముందు ఎకరాకు 50 కిలోల సూపర్ పాస్పట్ ను చల్లితే సేంద్రియ పదార్థాల స్థాయి ని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల పంట



దిగుబడి తగ్గిపోతుందని, వాతావరణ కాలుష్యం పెరగడంతో అత్యధిక ఉష్ణోగ్రతతో భూసారాన్ని కోల్పోతుందని సూచించారు. ముఖ్యంగా భూమిలో ఉండే నత్రజని, పాస్పరస్ వంటి పోషక పదార్థాల తో పాటు పంట దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. భూమికి ఉపయోగపడే పంట అవశేషాలు కూడా కాలిపోతాయనీ అంతేకాకుండా పంటకు మేలు చేసే ఖనిజ లవణాలు కాలిపోవడంతో పాటు పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు గడ్డిని తినే కీటకాలు చనిపోతాయన్నారు. పొలాల్లో వరి కొయ్యలను ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య సేవలో తుప్పరి జంపయ్య

**విరిగిన ఎముకలు అతకాలంటే జంపయ్య దగ్గరికి వెళ్ళాల్సిందే**

**19 ఏళ్లకే ఆయుర్వేద వైద్యంపై పట్టు**

**గతంలో 30 సంవత్సరాలుగా ఉచితంగా వైద్య సేవలు**

**70 సంవత్సరాల అనుభవం..**

**లక్షలాది మందికి చికిత్స**

**చెట్ల ఆకులు,వేర్లు,తైలం,**

**బెరళ్లతో చేసిన పసరు మందుతో చికిత్స**

**95 ఏళ్ల వయసులోను కొనసాగిస్తున్న సేవలు**

**ఉమ్మడి జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న పేషంట్స్**

**జంపయ్య సేవలకు పలు అవార్డులు**

**పద్మశ్రీ అవార్డు కోసం జంపయ్య ఎదురుచూపు**




గీసుగొండ మే17 మేజర్ న్యూస్ (సూర్య) : అతను ఎంబీబీఎస్ చదవ లేదు.. చదువుకున్నది పెద్ద బాలశిక్ష మాత్రమే కానీ అతని చేయపడితే విరిగిన ఎముకలు అతకాల్సిందే...ఎలాంటి స్కానింగ్,ఎక్స్ రే రిపోర్ట్ లేకుండా తన చేతి పట్టుతో చెప్పేస్తాడు.అతడే తుప్పరి జంపయ్య....తన తండ్రి ద్వారా నేర్చుకున్న ఆయుర్వేద వైద్యాన్ని గత 70 సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యంతో సేవలు అందిస్తూ ఎంతో మందికి విరిగిన ఎముకలు అతికించి బతికించారు తుప్పరి జంపయ్య.వైద్యరంగంలో విశేష అనుభవం ఉన్న డాక్టర్లు కూడా నయం చేయని కొన్ని కేసులను జంపయ్య తన ఆయుర్వేద వైద్యంతో నయం చేశాడు.వరంగల్ జిల్లా గీసుగొండ మండలం

మను గొండ గ్రామానికి చెందిన తుప్పరి జంపయ్య ఆయుర్వేద వైద్యంలో విరిగిన ఎముకలు అతికించడంలో ప్రావీణ్యం సాధించి గుర్తింపు పొందారు. ప్రజలకు అపారమైన సేవలందించి,గ్రామీణ ప్రజలకు ఆరోగ్యరంగంలో వెలకట్టలేని సేవలు అందించారు.70 సంవత్సరాల పాటు ఆయుర్వేద వైద్యంలో పనిచేసి,దాదాపు లక్షల మంది రోగులకు వైద్యసేవలు అందించారు. ముఖ్యంగా ఎముకలు విరిగిన రోగులకు ప్రత్యేకమైన చికిత్స అందించడంలో ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.

**30 సంవత్సరాల పాటు ఉచితంగా వైద్యసేవలు...పలు అవార్డులు**





చెట్ల ఆకులు,వేర్లు,బెరళ్లతో చేసిన పసరు మందుతో చికిత్స చేస్తూ గతంలో 30 సంవత్సరాల పాటు ఉచితంగా తన సేవలను అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యసేవలు అందుబాటులోకి



తెచ్చారు.ఆయన మానవత్వం తో కూడిన వైద్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు వెలకట్టలేని వరంగా మారింది.విషపు కాట్లు,వంధ్యత్వం,ఎముకల సమస్యలు వచ్చిన వారికి ఆయుర్వేద చికిత్సల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారు.మొదట మనుగొండ గ్రామంలో ఆయుర్వేద వైద్యశాలను ఏర్పాటు చేశారు. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక రోగుల రాకపోకలతో ఇబ్బందులు ఏర్పడటంతో తన కుమారుడు తుప్పరి సూర్యనారాయణ ఎక్కువ మందికి సేవలు అందించాలనే లక్ష్యంతో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద ఆరోగ్య వైద్యశాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ జంపయ్య కు పేరుంది.తుప్పరి జంపయ్య విశేష సేవలను గుర్తించి మహానంది పురస్కారం,తెలుగు వెలుగు సాహితీ వేదిక అవార్డు లాంటి






గౌరవాలను ఆయన అందుకున్నారు.ఆయుర్వేద వైద్యంలో వారి అంకితభావాన్ని గౌర విస్తూ మరిన్ని జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలకు ఆయన పేరు సూచిం చాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. ఆయన అహర్నిశలు ప్రజాసేవలో నిమగ్నమై,సంప్రదాయ ఆయుర్వేద వైద్యంలో తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి సేవలను గౌరవించేందుకు భారత ప్రభుత్వ అత్యు న్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డుకు ఆయనను ప్రతిపాదించాల్సిన అవసరం ఉందని,ఆయుర్వేద వైద్యంలో ఆయన అమూల్యమైన సేవలను దేశవ్యాప్తంగా గుర్తించేందుకు పద్మ అవార్డు అతి తగిన గౌరవం అవుతుందని,ఆయన సేవా మార్గాన్ని కొనసాగిస్తూ, ఆయుర్వేద వైద్యంలో ఆయన అద్భుతమైన సేవలను మరింత ప్రజలకు అందించడానికి అవసరమైన ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### చికిత్స విధానం

ఎముకలు విరిగిన వారు కొన్ని నియమాలు పాటిస్తూ..వారానికి ఒక కట్టు చొప్పున నెలకు నాలుగు కట్లు కట్టించుకున్నట్లయితే వారి ఎముకలు అత్తుకుం టాయి. విరిగిన ఎముకలు అతికిం చడానికి జంప య్య దగ్గర ఆధు నిక పరికరాలు లేవు.చెట్ల ఆకులు, ప్రత్యేకంగా తయారు చేసిన తైలం,బెర్రళ్ల తో వేర్లతో చేసిన పసురు మందును ఎముకలు విరిగిన చోట శరీరంపై మర్ధన చేసి గుడ్డతో కట్టుకడతారు.అలాగే ప్రత్యేకంగా తయారుచేసిన ఆయిల్ తో మర్దన చేస్తారు.ఎముకలు పక్కటెముకలు, మోకాళ్ల ,చేతులు, మోచేతులు



విరిగిన వారికి ఆసుపత్రిలో సిమెంట్ పట్టిలు వేసుకుని,అక్కడ నయం కాక తిరిగి జంపయ్యను ఆశ్రయిస్తున్నారు.ఇక్కడ మంచి పలితాలు రావడంతో జంపయ్య కు రాష్ట్రస్థాయిలో పేరు లభించింది. ప్రస్తుతం జంపయ్య కుమార్తె రమాదేవి ఆయుర్వేద వైద్యశాలను నడిపిస్తున్నారు.

### ప్రభుత్వం సహకరిస్తే ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం..

**తుప్పరి వికాస్( జంపయ్య మనవడు)**



తమ కుటుంబం నుండి తరతరాలుగా వస్తున్న ఆయుర్వేద వైద్య విధానాన్ని రాబో యే తరాలకు అందించడానికి ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నట్లు తుప్పరి జంపయ్య మనవడు తుప్పరి వికాస్ తెలిపారు.ప్రభుత్వం సహకరిస్తే ఆయుర్వేద పద్ధతిలో విరిగిన ఎముకలు అతికించే విధానాన్ని ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



**స్రవంతి -కరీంబాద్,వరంగల్.**

ఎలాంటి స్కానింగ్,ఎక్స్ రే రిపోర్ట్ లేకుండా ఎముకలు విరిగిన,బెణికిన ఇక్కడి ఆయుర్వేద వైద్యంతో నయం చేస్తారు.ఇక్కడ ప్రత్యేకంగా తయారుచేసిన తైలంతో మొదట మర్దన చేస్తారు.ఆతర్వాత చెట్టు ఆకులు,వేర్లతో చేసిన పసరుతో కట్టు కడతారు.3 లేక 4 కట్లతో మొత్తం నయమవుతుంది.









# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తగినన్ని సంచులు టార్పాలిన్ లు ఉండేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

నెల్లికుదురు మే17 మేజర్ న్యూస్(సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైనన్ని గన్ని సంచులు,టార్పాలిన్లుఅందుబాటులో ఉండేలా చూసుకోవాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, ఎర్రబెల్లి గూడెం గ్రామాలలోనిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూధాన్యం కొనుగోలు చేసి రవాణా చేసే సమయం వరకు అధికారులుఅప్రమత్తంగా ఉండాలనిఅన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగారైతులకు ఇబ్బంది కలగకుండాదాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.వాతావరణమార్పునుదృష్టిలో ఉంచుకొని అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతిదానియబు గింజ ప్రభుత్వం సేకరిస్తుందనిరైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని సూచించారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అధిక దిగుబడి ఉన్నందునవాటికి అనుగుణంగాకొనుగోలు కేంద్రాలలో తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందునకేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం,వైద్య సౌకర్యాలు ఓఆర్ఎస్ లు,తదితర మందులను అందుబా టులో



ఉంచుకోవాలని అన్నారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితేజిల్లా కేంద్రం లోని కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ వీర బ్రహ్మచారి ధాన్యం కొనుగోళ్లపై అందుబాటులో ఉంటారని,సమస్య వస్తే సంపాదించాలనే సూచించారు.వారి వెంటమండల ప్రత్యేక అధికారి జీనుగు మరియన్న,తహసిల్దార్ కోడి చింతల రాజు,సీఈఓ బంధారపు యాదగిరి, పులి శుభాష్,అధికారులు తదితరులు ఉన్నారు.





# వరి రైతుల కంట కన్నీరు

గణపురం మే 17 మేజర్ న్యూస్ సూర్య:ఆకాల వర్షంతో రైతులు అతలాకుతలమవుతున్నారు. ధాన్యం తడిసి ముద్దవడంతో బోరుమంటున్నారు. చేతికందిన పంట కళ్ళముందే నేలపాలు కావడంతో విలసిస్తున్నారు. ధాన్యం తడిసి ముద్దవడంతో పంటల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని, పెట్టుబడులైనా వస్తాయోరావోనని కలత చెందుతున్నారు.భారీగా కురుస్తున్న వర్షాలతో రైతన్నలు అవస్థలు పడుతున్నారు. బారీ వర్షం వల్ల ధాన్యం గింజలు నేల రాలి మొలకలు వచ్చాయి. వరి పంటలు పూర్తిగా



నేలవాలాయి. గణపురం మండలం లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అరబోయగా ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయి నీటిలో తేలియాడింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే మండలంలో వరి కోతలు ప్రారం భమైనప్పటికీ మరో వారం రోజుల్లో పూర్తికానున్న దశలో వర్షాలు రైతుల్ని నిండా ముంచాయి. కొనుగోలు కేంద్రాల



వద్ద ఆరపోసిన ధాన్యం మొలకెత్తాయి. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తేమ శాతం రావాలని చెప్పడం, మిల్లర్లు కూడా ధాన్యం తీసుకోకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని రైతులు వాపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# భారీ వర్షంతో కూలిన టెంట్లు

## చిత్తడిగా మారిన రోడ్లు

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

## పరిస్థితి సమీక్షించి పునరుద్ధరించిన కలెక్టర్ ఎస్పీ లు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 17 మేజర్ న్యూస్: శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో టెంట్లు కూలిపోవడంతో పాటు రోడ్లన్నీ చిత్తడిగా మారాయి విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం కలిగింది.ఈనేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించారు. రాత్రి నుండే ఇద్దరూ సరస్వతి ఘాట్, టెంట్ సిటీ, స్టాల్స్ ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.వర్షం కారణంగా విద్యుత్తు సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టి మళ్లీ విద్యుత్ సరఫరా కొనసాగించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత సిబ్బందికి సూచనలు, మార్గదర్శకాలు అందజేస్తున్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి మే.17, మేజర్ న్యూస్ (సూర్య): రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారీ తో కలిసి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంక్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని అన్నారు.మండల స్థాయిలో పరిశీలించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు తదుపరి చర్య నిమిత్తం పంపాలని తెలిపారు. అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో బ్యాంకర్లు, ఎంపీడీవోలతో పరిశీలన జరపాలని అన్నారు. పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి జాబితాను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నాగుర్లను మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల

## ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కమిటీ



పరకాల  మే 17, పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి నవత శివాజీ,కోశాధికారి ఎర్రం లక్ష్మణ్ లు శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ ఫర్టిలైజర్ పేస్టిసైడ్స్ సీడ్స్  వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి  బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కార్యవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వ్యక్తి పై కేసు నమోదు

తరిగొప్పుల మే 17 మేజర్ న్యూస్ (సూర్య): ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి వేరే అమ్మాయితో వివాహం చేసుకునేందుకు సిద్ధమైన సంఘటన తరిగొప్పుల మండల కేంద్రంలో చోటుచేసుకుంది ఎస్ఐ శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కోనేటి మణికంత  ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి ఆమెతో శారీరకంగా కలిసి గర్భవతి చేసి పెళ్లి చేసుకోకుండా వేరే అమ్మాయినీ పెళ్లి చేసుకునేందుకు సిద్ధం కాగా బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శనివారం రోజున అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

## కాళేశ్వరం లో సెల్ ఫోన్ నెట్ వర్క్ సేవలకు తీవ్ర అంతరాయం

**భక్తుల రద్దీ పెరగడంతో ఇబ్బందులు**

**తాత్కాలిక టవర్లు ఏర్పాటు చేయని నెట్ వర్క్ యాజమాన్యాలు**

**తాత్కాలిక సెల్ టవర్లు ఏర్పాటు చేయాలని భక్తుల విజ్ఞప్తి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 17 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో భక్తుల రద్దీ పెరగడంతో సెల్ ఫోన్ నెట్ వర్క్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శనివారం వీకెండ్ భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతో సరిపడా సెల్ ఫోన్ టవర్లు లేకపోవడంతో ఫోన్లు పనిచేయక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భక్తుల రద్దీ పెరుగుతుందని ముందే ఊహించిన అధికారులు తాత్కాలిక సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో మేడారం జాతర సందర్భంగా  సెల్ ఫోన్ నెట్ వర్క్ యాజమాన్యాలు ప్రత్యేకంగా టవర్లను ఏర్పాటు చేసేవారు కానీ సరస్వతి పుష్కరాల సందర్భంగా సంబంధిత కంపెనీలు అదనంగా మొబైల్ టవర్లను ఏర్పాటు చేయకపోవడంతో నెట్వర్కింగ్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాట్సాప్ పని చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నార్మల్ కాల్ చేసినా వాయిస్ క్లారిటీ లేక భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల స్పందించి అదనంగా మొబైల్ సెల్ ఫోన్ టవర్లను ఏర్పాటు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏకాభిప్రాయం మేరకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు




**ఎమ్మెల్యే దొంతి మాధవరెడి**

**నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత**

**సన్నాహక ఎన్నికల సమావేశంలో వెల్లడి**

నెక్కొండ మే 17 మేజర్ న్యూస్ (సూర్య): పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులు కార్యకర్తలకే ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, వచ్చేసా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకాభిప్రాయం మేరకే టికెట్ల కేటాయింపు జరుగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల సమావేశానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ముఖ్య అతిథిగా పీసీసీ పరిశీలకులు, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూపార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు .ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్  మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా , ఏకతాటిపై ఉందని అన్నారు.డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవ రెడ్డి  సీనియర్ నాయకులు అని , వారికి అధిస్థానం తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ చైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, చెన్నరావుపేట, నెక్కొండ మండలాల అధ్యక్షులు బక్కి అశోక్,హరిప్రసాద్, ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,యువజన మండల అధ్యక్షులు, మండల యువజన నాయకులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం చెరువు కట్ట కబ్జాకు యత్నం

**అడ్డుకున్న గ్రామస్థులు**

**రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్, ఐబీ,ఏఈ లు**

**ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తులపై**

**పోలీస్ లకు పిర్యాదు చేసిన ఐబీ,ఏ ఈ**



గీసుగొండ మే17 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని రాంపురం చెరువు కట్టను కబ్జాకు యత్నించిన ఇద్దరు వ్యక్తులపై  గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.గీసుగొండ తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,ఐబీ, ఏఈ లు రాంపురం చెరువు కట్టను గ్రామస్తులతో



కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రాంపురం గ్రామస్తులు మాట్లాడుతూ బండారి నరేందర్,బండారి శ్రీనివాస్ అనే వ్యక్తులు చెరువు కట్ట స్థలం భూమి కబ్జాకు ప్రయత్నించారని,చెరువు కట్టను జెసిబి తో చదునుచేయడానికి ప్రయత్నించగా తాము అడ్డుకున్నామని తెలిపారు.ఇదే విషయమై కట్టను ధ్వంసం చేసిన వ్యక్తులపై ఐబీ,ఏఈ లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి చెరువు కట్ట ఉందని,సదరు వ్యక్తులు రాంపురం చెరువు కట్టను ఆక్రమించుకొని అమ్ముకోవాలని ప్రయత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు.ఇదే విషయమై గీసుగొండ సీఐ ని వివరణ కోరగా రాంపురం చెరువు కట్ట కబ్జాకు ప్రయత్నించిన వ్యక్తులపై ఐబీ,ఏఈ లు ఫిర్యాదు చేశారని,విచారణ జరిపి కబ్జాకు ప్రయత్నించిన నిందితులపై కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.



## అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17,మేజర్ న్యూస్ (సూర్య): ఇంటర్మీ డియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి మే – 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే – 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరగనున్నాయన్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన (14) పరీక్ష కేంద్రాల్లో (2539) మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, (1594) రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం (4133) మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు.ఈ మేరకు (14) మంది చీఫ్ సూపరిం టెండెంట్లు, (14) మంది డిపార్ట్మెంటల్ అధికారులు, (01) అదనపు చీఫ్ సూపరింటెం డెంటు, (01) కస్టోడియన్,(1) ఫ్లయింగ్ స్క్వాడ్, (1) ను నియమించామన్నారు.నిర్దేశించిన మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో డీ.ఐ.ఈ.ఓ మాధార్,ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ నరేష్, డి.ఎం.హెచ్. ఓ రవి రాథోడ్,మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి.సర్వయ్య, జి.సి.జి.డి.ఓ శ్రీరాములు, తొర్రూరు మునిసిపల్ కమిషనర్ శాంతి కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, పోస్టల్ అధికారి గోపీకృష్ణ, ఆర్టీసీ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా అరుణ ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు



పరకాల, మే 17, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ,సీడ్స్ నూతన అధ్యక్షులుగా గంద వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శివాజీ, కోశాధికారిగా ఎర్ర లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పరకాల ఎరువులు పురుగుమందులు, విత్తన డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్, పేస్టిసైడ్స్ ,సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ ప్రొప్రైటర్ శివాజీ, కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ యజమాని ఎర్ర లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నా మీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లుకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను శిరసా వహిస్తూ వరంగల్ జిల్లా , పరకాల పట్టణ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు




## ఫీల్డ్ అసిస్టెంట్ ల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షులుగా ధరావత్ ఆనంద్

నెల్లికుదురుమే17 మేజర్ న్యూస్(సూర్య): ఫీల్డ్ అసిస్టెంట్ ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆనంద్ తెలిపారు.శనివారం క్షేత్ర సహాయాల సమక్షంలోనూతన మండల కమిటీని ఎన్నుకునిమండల అధ్యక్షులుగా వావిలాల చెందిన ధరావత్ఆనంద్,ఉపాధ్యక్షులుగా ఎర్ర బెల్లి గూడెంకి చెందినవంగాల సోమయ్య,ప్రధాన కార్యదర్శిగా మేచరా జుపల్లి కి చెందిన తోటయాకాంతం లను ఎన్నుకున్నారు. గ్రామాలలో నిఉపాధిహామి పథకాలలో ఎన్నోరకాలఆటుపోట్లను ఎదుర్కొంటు ప్రజలకు అందుబాటులో సేవలందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్లు రవీందర్,గౌరవ అధ్యక్షులు గుగులోతుబిక్షపతి, చెడుపాక నరేష్,భద్రయ్య,ఇస్మాయిల్,వీరమని, అనపురం వెంకన్న, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ క్రైమ్ నూతన ఏసీపి గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ క్రైమ్ నూతన ఏసిపి గా వి. కిరణ్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ క్రైమ్ విభాగం నూతనంగా ఏసీపీగా నియమించబడిన వి. కిరణ్ కుమార్ శనివారం క్రైమ్స్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీబీ కిరణ్ కుమార్ ను అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నర్సంపేట టౌన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ మైదం తేజ – నర్సయ్య దంపతుల కుమారుడు మైదం శ్రీకాంత్ – సుప్రియల వివాహ రిసెప్షన్ లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్, తప్పేట రమేష్, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ అమిరుద్దీన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, గొట్టే శివ, తలబోయిన రాజు, రెడ్డబోయిన రాజు, మైదం రాము తదితరులు పాల్గొన్నారు

### డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో

## కాజీపేట రైల్వే స్టేషన్‌లో తనిఖీ లు



కాజీపేట, మే 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా శనివారం సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల

# పురోగతిని త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 17, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాలోని మండలాల వారిగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ఇందిరమ్మ ఇల్లు అధికారులు, ఎం.పి.డి.ఓ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మానణానికి దరఖాస్తుల వేరిఫికేషన్ పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మండలాల నుండి ఎం.పి.డి.ఓ ల ద్వారా వచ్చిన దరఖాస్తులను వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఏదైనా మండలాల్లో పెండింగ్ దరఖాస్తులు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టితో త్వరగా పూర్తి చేసి హార్డ్ కాపీలను అందజేయాలని అన్నారు. సింగిల్ పర్సన్, ఒకే ఇంటి నెంబర్ గల లబ్ధిదారుల ధరఖాస్తులను ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఫీల్ వేరిఫికేషన్ చేసి లబ్ధిదారులను, వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. 60 సంవత్సరాల పై బడిన లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి లెవల్లో దరఖాస్తుల వేరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మునిసిపల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీగా దరఖాస్తులను వేరిఫికేషన్ చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. దీనికి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా క్షేత్ర స్థాయి లో పరిశీలన జరుగుతుంది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం అన్ని మండలాల ఎంపీడీఓ లతో జూమ్ మీటింగ్ ద్వారా వెరిఫికేషన్ కి సంబందించి పలు సూచనలు జారీ చేసారు . ఈ సందర్బంగా కలెక్టర్ాా మాట్లాడుతూ ప్రతీ మండలం వారీగా వచ్చిన దరఖాస్తు లను సమీక్షిస్తూ ఎంత మేరకు వెరిఫికేషన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం కి సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని తెలిపారు.సమావేశం లో ఎస్సి కార్పొరేషన్ ఈడి మాధవి లత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





ములుగు, సూర్యప్రతినిధి మే 17 (మేజర్ న్యూస్): ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తాగునీటి వసతి, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఓపెన్ చేసి ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని ఆన్నారు. ఫ్లయింగ్ స్కా రడ్స్ , సిట్టింగ్ స్కార్డ్స్, ఏర్పరిచి పర్యవేక్షణ చేయాలని, అందరు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డి. చంద్రకళ డిఐఈఓ, ఎన్. వీరేందర్, డిఇసి -ఐ5. బి.శ్రీనివాస్ డిఇసి -ఐఐ, చంద్రశేఖర్, డీఎం ఎచ్ ఓ, నాగేశ్వరరావు డిఇ, టీజి ఎన్పిడిసిఎల్ సురేష్, సిఐ దయానంద్, ఇన్స్పెక్టర్ పోస్టల్ డిపార్ట్మెంట్. ఆయ సంబందిత అధికారులు పాల్గొన్నారు

## జిల్లా యంత్రాంగం

# పూర్తి అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్ సూర్య: సరస్వతి పుష్కరాలు సందర్భంగా నేడు (ఆదివారం )ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పూర్తి అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఆరోగ్య సేవలు, తాగునీరు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో శనివారం వాహనాలు రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని అలాంటి సమస్య రాకుండా పకడ్బందీగా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వాహనాలు క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తులు క్యూ పాటించుట వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం జరిపి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు. శనివారం భక్తులు రద్దీ పెరిగి ట్రాఫిక్ జామ్ అయిన సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తెల్లవారుజాము నుండే భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని స్పష్టం చేశారు.

## సబ్సిడీపై అందుబాటులో జీలుగు విత్తనాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సహకార సంఘాల నందు , ఆగ్రో రైతుసేవ కేంద్రాలలో జీలుగు విత్తనాలను సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జనగామ జిల్లాకి గాను 5000 యుటిఎస్ ఐదువేల క్వింటాలు జీలగ విత్తనాలు అలాట్మెంట్ ఇవ్వటం జరిగిందన్నారు. 30 కిలోల బస్తా పూర్తి ధర 4275 కిగాను 2137.5 సబ్సిడీ పోను రూ.2137.5 చెల్లిస్తే రైతులకు అందిస్తామన్నారు. ఇది 2.20 ఎకరాలకు వస్తుందని , విత్తనాలు కావల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్సో సంబంధిత ఏఈవోల దగ్గర పర్మిట్ పొంది అగ్రో సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహకర సంఘాల వద్ద విత్తనాలను పొందాల్సి ఉంటుందని తెలిపారు. జీలుగ విత్తనాలను విత్తి ఏపుగా పెరిగిన తర్వాత పంట పొలాల్లో కలియ దున్నడం వల్ల ఆ భూమిలో సారవంతం పెరిగి వచ్చే వర్షాకాలంలో పంట దిగుబడి పెరిగేందుకు ఎంతో దోహద పడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.



## విద్యుత్ షాక్ తో 5 పాడి గేదెల మృతి



భూపాలపల్లి రూరల్ మే 17 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ వద్ద పంట పొలాల్లో దారుణం చోటుచేసుకుంది. పంట పొలాల్లో 11 కెవి విద్యుత్ వైర్ తెగిపడి కొడారి ఓదెలు, బోయిని రమేష్ కు చెందిన ఐదు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. మృతి చెందిన గేదెల విలువ ఐదు లక్షలు ఉంటుందని, ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు చనిపోయిన గేదెలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, గేదెలే జీవనోపాధిగా జీవిస్తున్న తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

### కౌన్సిల్ హాల్ స్విమ్మింగ్ పూల్ పనులను

## వేగవంతంగా పూర్తి చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనుల పురోగతిని పరిశీలించిన మేయర్**



వరంగల్ టౌన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య: కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులతో పాటు స్విమ్మింగ్ ఫూల్ పనులను వేగ వంతం గా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులతో పాటు ఇండోర్ స్టేడియం సమీపం లో నిర్మిత మౌతున్న స్విమ్మింగ్ ఫూల్ పనులను కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ శనివారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భం గా కౌన్సిల్ హాల్ నిర్మిత పనులను పరిశీలించి కొనసాగుతున్న పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని హాల్ లో ఏర్పాటు చేయనున్న టైల్స్ నమూనాల డిజైన్ లను పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు మేయర్, కమిషనర్లు తగు సూచనలు చేశారు. స్విమ్మింగ్ ఫూల్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించి ఆక్వా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడిన మేయర్ వేగవంతం గా పనులను పూర్తి చేసి వెంటనే స్విమ్మింగ్ ఫూల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, డి ఈ కార్తీక్ రెడ్డి, ఏ ఈ లు రాగి శ్రీకాంత్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధ రాత్రి వర్షం.. అన్నదాత ఆగం



## ఆందోళనలో అన్నదాతలు

మల్హర్, మే 17 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో శుక్రవారం అర్థ రాత్రి కురిసిన వర్షానికి రైతులు ఆగమాగం అయ్యారు. అకాల వర్షానికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వర్షం నీరు చేరకుండా కాపాడేందుకే రైతులు పరదలు కప్పుతు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలని ఆదేశించిన ఫలితం మాత్రం శూన్యం, కొనుగోలు ఎందుకు నెమ్మదిగా సాగుతున్నాయో రైతులకు అర్థం కావడం లేదు. ఒక వైపు ప్రకృతి కన్నెరా చేస్తూంటే రైతులు కన్నీరు కారస్తున్నారు. అకాల వర్షాలు రైతులు పాలిట శాపంగా మారింది. వడ్లు కొనుగోలు వేగవంతంగా పూర్తి చేసేందుకు ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రకృతి పగపట్టినట్టు అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్మడానికి అష్ట కష్టాలు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. వడ్లను తొందరగా కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ సీఎండి రామాంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

భూపాలపల్లి రూరల్ మే 17, మేజర్ న్యూస్ సూర్య: సరస్వతి పుష్కరాలకు భూపాలపల్లి జిల్లా కేంద్రం మీదుగా వెళుతున్న భక్తులకు సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ హైదరాబాద్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సహకారంతో స్థానిక కమలాపూర్ క్రాస్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదానం కార్యక్రమం 3 రోజులుగా విజయవంతంగా కొనసాగుతుంది. అందులో భాగంగా శనివారం మున్సిపాలిటీ డీఈ రవీంద్రనాథ్, లింకేపల్లి రమేష్, శ్రీ రాధాకృష్ణ కోల్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం శిరుప రాజయ్య, 24వ వార్డు మాజీ కౌన్సిలర్ శిరుప అనిల్ ముఖ్య అతిధులుగా పాల్గొని పుష్కరాలకు వెళ్లే భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం పుష్కరాలు ముగిసే వరకు అనగా ఈనెల 26వరకు కొనసాగుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు పట్ల పుష్కరాలకు వెళుతున్న, తిరిగి వస్తున్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గండ్ర సత్తన్న యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**జల్ హీ అమృత్, నీటి సరఫరా తీరు పై**

**కమిషనర్ తో కలిసి సమీక్షా సమావేశం**



వరంగల్ టౌన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య: జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జల్ హీ అమృత్, నీటి సరఫరా తీరు పై కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో జీడబ్ల్యూ ఎంసీ కి ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని5 ,15 ఏం ఎల్ డి ఎస్టిపి లలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు కు,ఎస్ టి పి భవనాల మీద సోలార్ ఏనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పత్తి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా ఏర్పాటు చేయుటకు మొత్తం గా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని మేయర్ అధికారులకు సూచించారు. అనంతరం నీటి సరఫరా తీరు ను సమీక్షించిన మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి చివరి పాయింట్ వరకు నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎప్పటికప్పుడు లీకేజీ లను అరికట్టాలని తెలిపారు. నీరు అందని చివరి ఏరియాలకు నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమం లో ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, సంతోష్ బాబు, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి పై సీఎం తో చర్చించిన ఎమ్మెల్యే కడియం**

**87కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు**

**త్రాగు నీటి వసతుల కోసం 20కోట్ల ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**అతి త్వరలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని హామీ**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై సీఎం తో చర్చించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, కార్యాలయాల నిర్మాణం, అభివృద్ధి పనులకు సంబంధించి 87 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి అందజేశారు. స్మశాన వాటికల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణకు డంపింగ్ యార్డ్, మున్సిపల్ కార్యాలయం, మీటింగ్ హాల్, టౌన్ హాల్, గెస్ట్ హౌస్, సమీకృత మార్కెట్ నిర్మాణం, థీమ్ పార్కుల ఏర్పాటు, ప్రధాన కూడళ్ళ అభివృద్ధి, విద్యుద్దీకరణ పనులకు సంబందించి 87కోట్ల విలువైన ప్రత్తిపాదనలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి కి అందజేశారు. అలాగే మున్సిపాలిటీలో త్రాగు నీటి అవసరాలకు సంబందించి వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, అంతర్గత పైప్ లైన్ ఏర్పాటు వంటి పనులకు 20కోట్ల విలువైన ప్రతిపాదనలను సీఎం కి అందజేసి అమృత్ 2.0 పథకం కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం అందజేసిన ప్రతిపాధనలను పరిశీలించి వీలైనంత తొందరలో మంజూరు ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీ ని కలిసిన ఎన్‌హెచ్ఆర్‌సి కమిటీ సభ్యులు





నర్సంపేట టౌన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవీందర్ రెడ్డి ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, నర్సంపేట మండల సెక్రెటరీ మారపాక రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ, దుగ్గొండి మండల సెక్రెటరీ జన్ను బాబు లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**నేడు ఆదివారం భక్తుల రద్దీ పెరిగే అవకాశం**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 17 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల సందర్భంగా ఆదివారం ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.పుష్కర ఘాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ఆరోగ్య సేవలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో శనివారం వాహనాలు రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని అలాంటి సమస్య రాకుండా పకడ్బందీగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనాలు క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తులు క్యూ వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. శనివారం భక్తులు రద్దీ పెరిగి ట్రాఫిక్ జామ్ అయిన సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తెల్లవారుజాము నుండే భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు వారికి.కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని స్పష్టం చేశారు.

## పొనగండ్ల గ్రామ కాంగ్రెస్

# నూతన కమిటీ ఎన్నిక



రేగొండ, మే 17, మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండలంలోని పొనగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని నూతనంగా శనివారం ఎన్నుకోవడం జరిగింది. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఎంపిటిసి పరిధి ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పక్కాయల నరసయ్య, మండల నాయకులు గండి తిరుపతి ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

గ్రామ కమిటీ అధ్యక్షులుగా పోశాల నరేష్, ఉపాధ్యక్షులుగా పిట్ట సురేష్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం సాయిలు, కార్యదర్శిగా అల్లం తిరుపతి, కోశాధికారిగా యాప శెట్టి ప్రశాంత్, అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సురేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా మొగుళ్ళ అక్షర, కిసాన్ సెల్ అధ్యక్షులుగా రాజయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుని గా అయ్యూరు భాస్కర్, కమిటీ సభ్యులుగా గుర్రం రఘుపతి, నాంపల్లి శంకర్,నరసయ్య, యాప శెట్టి ప్రశాంత్, నంబుల రాజు, వంగ అశోక్, మైదం ప్రవీణ్, గార్డెన్ పైడి మధ్య రాజయ్య నంబుల అశోక్ మైదం వేణు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కి అంతర్జాతీయ గుర్తింపు



**- వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న సేవలకు గాను ఐ ఎస్ ఓ సర్టిఫికేట్ జారీ**

**- సర్టిఫికెట్ అందుకున్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు**

వర్ధన్నపేట మే 17 మేజర్ న్యూస్ సూర్య:వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలకు ఆర్థిక తోడ్పాటు అందించి రైతుల యొక్క అభ్యున్నతికి అభివృద్ధికి కృషి చేసినందుకుగాను అంతర్జాతీయ ఐఎస్ఓ గుర్తింపును అందించి సర్టిఫికెట్ జారీ చేసినట్లు టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు తెలిపారు.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థ (ఐ ఎస్ ఓ) జారీచేసిన సర్టిఫికేట్ నీ శనివారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అందుకన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నందు పాలకవర్గం , ఉద్యోగస్తుల సహకారంతో వ్యవసాయ సంబంధించిన ఋణాలలో నాబార్డ్, ఆర్బిఐ ఆదేశాలకు లోబడి అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ రైతుల యొక్క వ్యవసాయ అనుబంధ రంగాలకు ఆర్థికంగా తోడ్పాటును అందిస్తూ వారి అభివృద్ధికి ఒక మంచి మేనేజ్మెంట్ తో చేపట్టిన సేవలకు గాను శనివారం అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థ (ఐ ఎస్ ఓ) ద్వారా సర్టిఫికేట్ అందుకోవడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీజీ క్యాబ్ ఎండీ వై కృష్ణా రావు,ఆదిలాబాద్ డిసిసిబి చైర్మన్ బోజా రెడ్డి, ఐ ఎస్ ఓ మేనేజింగ్ డైరక్టర్ శివయ్య పాల్గొన్నారు.

## కొండగట్టుకు పాదయాత్ర



గీసుగొండ.మే17 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,అంజన్న భక్తుడు..కన్నె స్వామి గోనె వినయ్ కుమార్ రెడ్డి,గోనె శరన్ తేజ ఇద్దరు మండలంలోని ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి నుండి కొండగట్టుకు వరకు పాదయాత్రగా బయలు దేరారు.4 రోజులపాటు పాదయాత్రగా వెళ్లి హనుమాన్ జయంతి నాటికి కొండగట్టుకు చేరుకోనున్నట్లు వారు తెలిపారు.గంగదేవిపల్లి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో,పాడీ పంటలతో పిల్లపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరినట్టు తెలిపారు. పాదయాత్రగా వెళ్తున్న కన్నె స్వాములకు మంగళహారతులు,ప్రత్యేక పూజలతో కుటుంబ సభ్యులు,హనుమాన్ మాలాదారులు వీడ్కోలు పలికారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

### గణపురంలో విషాదం



గణపురం మే 17 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన అల్లపు హరీష్ (26) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మార్చి 1 న రేగొండ మండలం రామన్నగూడెం తండా మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కాగా హరీష్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. అనంతరం ఎంజీఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు హరీష్ కు భార్య అశ్విక కుమారుడు ఉన్నారు. హరీష్ మృతితో మండల కేంద్రంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## అందుబాటులో జిలుగ విత్తనాలు

వర్ధన్నపేట, మే 17 మేజర్ న్యూస్ సూర్య: వానకాలం 2025-26 పంట సీజనుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడిపై అందించే పంచ్చిరొట్టే ఎరువులుగా ఉపయోగించే జీలుగా విత్తనాలు అందుబా టులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జీలుగా విత్తనాలు 19 వ తేది సోమవారం నుండి ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలలో పంపిణికి సిద్ధంగా ఉంటాయన్నారు. కావల్సిన రైతులు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్ తమ క్లస్టర్లోని వ్యవసాయ విస్తరణ అధికారికి అందించి ధృవీకరించుకరణ అనంతరం అగ్రోస్ రైతు సేవకేంద్రంలో అందించినట్లయితే సబ్సిడితో అందించే జీలుగ విత్తనాలు పంపిణి చేస్తారని తెలిపారు. వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట అగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 500 బ్యాగులు, ఇల్లంద అగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 500 బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతుల సౌలభ్యం నిమిత్తం వర్ధన్నపేట, దమ్మన్నపేట, ల్యాబర్తి క్లస్టర్లకు సంబందించిన రైతులు వర్ధన్నపేట ఆంగ్రోస్ కేంద్రంలో ఇల్లంద, కట్రియాల, నల్లబెల్లి, క్లస్టర్లకు సంబందించిన రైతులకు ఇల్లంద అగ్రోస్ రైతు సేవ కేంద్రంలో జిలుగ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 50 శాతం సబ్సిడితో 30కిలోల బ్యాగు ధర రైతుకు రూ.2138 లు చెల్లించి తీసుకోవాలన్నారు. మిగతది ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. రెండున్నర ఎకరాలు సాగు చేసే రైతుకు ఒక్క బ్యాగు, అపై సాగు చేసే రైతుకు రెండు బ్యాగులు అందించబడుతాయని స్పష్టం చేశారు. రైతులు ఈ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విత్తనాలు సకాలంలో పొందగలరని విజ్ఞప్తి చేశారు.

# పుష్కర స్ధానాలతో కిటకిటలాడిన

# కాళేశ్వర త్రిలింగ క్షేత్రం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మే 17, మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర త్రివేణి సంఘంలో శనివారం పుష్కర మూడవరోజు భక్తులు పుష్కర స్ధానాలతో సరస్వతి నది కిటకిటలాడింది. తెలంగాణ, మహారాష్ట్ర ,చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు పుణ్య స్ధానాలు ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. పుష్కరాల సందర్భంగా ఘాట్లు భక్తులతో కిటకిట లాడాయి. ఉదయం నుండే భక్తులు పుష్కర స్ధానాలకు సరస్వతి ఘాట్ల కు చేరుకొని పుణ్య స్ధానాలు ఆచరించారు భక్తుల రాకతో ఘాట్ల వద్ద ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది.















## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



దేవరప్పుల మే 17 మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 27, 28, 29వ తేదీల్లో దేవరుప్పుల మండల కేంద్రంలో నిర్వహించే సీపీఎం జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి గడ్డం యాదగిరి అధ్యక్షత వహించగా సింగరపు రమేష్ మాట్లాడారు. మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు జిల్లా వ్యాప్తంగా క్రియా శీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను అంచనా వేస్తూ.. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పోరాటాలు ఉధృతం చేసేందుకు పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇచ్చేందుకు ఈ తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ పదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదని, మతతత్వ విధానాలను, హిందుత్వ భావజాలంపై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల పైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని సింగారపు రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి దాసగాని సుమ ఐలాపురం నరసమ్మ రెడ్డిరాజుల నారాయణ కొప్పుల ఉప్పలయ్య పయ్యావుల బిక్షపతి చింత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 64 లక్షల వ్యయంతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్



ఆత్మకూరు మే 17, మేజర్ న్యూస్ (సూర్య):హనుమకొండ జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసరావు శనివారం ఆత్మకూరు మరియు తిరుమలగిరి గ్రామపంచాయతీలను సందర్శించినారు. ఈ సందర్భంగా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాకు 64 లక్షల వ్యయంతో చేపట్టే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ లు రెండు యూనిట్లు . అందులో ఒకటి ఆత్మకూర్ రెండవది హసన్ పర్తి లో నిర్మాణం చేపట్టుటకు నిర్ణయించడమైనది . దీనిలో భాగంగా ఆత్మకూరులో ఇట్టి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించామన్నారు. అట్టి వివరాలు పంపించినట్లయితే త్వరలోనే కలెక్టర్ ద్వారా మంజూరీ చేయించి నిర్మాణం చేపడతామన్నారు. ఒక యూనిట్ కు ఆత్మకూర్, దామెర, శాయంపేట, పరకాల మరియు నడికూడ (5) మండలాలను సమీకృతం చేయబడుతుందన్నారు. తదుపరి ఆత్మకూర్ మరియు తిరుమలగిరి గ్రామపంచాయతీలలోని నర్సరీ, వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్) ను సందర్శించి వర్షాకాలం మొదలయ్యేసరికి మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, అలాగే ప్రతి గ్రామపంచాయతీలో 100 నుండి 300 వరకు ఉపాధి హామీ కూలీలు ప్రతి రోజు పనిచేసేలా చూడాలని అదేవిధంగా కూలీలకు ప్రతి రోజు 300 నుండి 307 రూపాయలు కూలీ వచ్చేలా మార్కింగ్ ఇచ్చి కొలతల ప్రకారం పని జరిగేలా చూడాలని ఎట్టి పరిస్థితుల్లోనూ 250 రూపాయల కంటే తక్కువ పని చేయకూడదని కూలీలకు అర్థమయ్యేలా చెప్పాలని, ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేలా మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండేలా పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, డిటిసి శ్రీధర్, ఈసీ రాము, టి ఏ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, అనూష, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్ మరియు సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు, నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం






డోర్నకల్ మే17: మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని చిలుకోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు అన్నారు.శనివారం చిలుకోడు పాఠశాల పరిధిలోని గ్రామాలు,తండాల పరిసర ప్రాంతాలతో పాటుగా ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లిన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏకరూప దుస్తులు మధ్యాహ్నభోజనం,పుస్తకాలు,నోట్ బుక్ లు తదితర సౌకర్యాలు అందించడమే కాకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉపాధ్యాయుల కొరత లేకుండా అన్ని సబ్జెక్టులకు పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉంటారని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మత్తులో పడకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దోపిడి రహిత సమాజం కోసం సీపీఐ నిరంతర పోరాటం



### కడవెండి దొడ్డి కొమురయ్య భవన్ లో సిపిఐ 4వ మండల మహాసభ

### సిపిఐ మండల కార్యదర్శిగా జీడి ఎల్లయ్య 4వ సారి ఏకగ్రీవం

దేవరుప్పుల మే 17 మేజర్ న్యూస్ (సూర్య):నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మండల మహాసభ మండల పరిధిలోని కడవెండి దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ మహాసభకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు యాకూబ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాసభకు ముందు పార్టీ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు ఎడ్ల నారాయణ ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీజేపీతో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి విచారకరమన్నారు. టెర్రరిజాన్ని అంతమొందించడానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వారి మద్దతు ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ ఎక్కువ కేటాయించడం, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు నిధులు తక్కువ కేటాయించడం, వెనక బడిన రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయడం సరైనా పద్ధతి కాదన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. సీపీఐకి ఎంతో బలం ఉందని, పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు,




ఉద్యమాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీగా మంచి గుర్తింపు ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభ అనంతరం సిపిఐ మండల కార్యదర్శిగా 4వ సారి జీడి ఎల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సోమయ్య రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి బెజగం ఎల్లయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గనుపాక ఆగయ్య ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సుజిత్ ప్రశాంత్ గ్రామ కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల మే 17 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన మేడ బిక్షపతి – సుశీల దంపతుల కుమార్తె నూతన వధువు నందిని ని ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు మేడ విద్యాసాగర్ సీనియర్ నాయకులు కాడబోయిన యాదగిరి మేడ మహేందర్ మేడ రాంచందర్ మేడ చిరంజీవి పల్లెర్ల నవీన్ మేడ మారయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర



ఆత్మకూరు మే 17, మేజర్ న్యూస్ (సూర్య)"ఆత్మకూరు మండలంలోని కామారం గ్రామ శ్రీ సీతా రామ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ మాలాధారణ కమిటీ భక్తులు హనుమాన్ మాల గురు స్వామి కందుకూరి నరేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళా మణులు, కొబ్బరికాయలతో మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ స్వామి వారి శోభయాత్ర విజయవంతంగా నిర్వహించారు ప్రజలు ఆయురారోగ్యాలతో,పాడిపంటలతో వృత్తి వ్యాపారాలలో, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మాల ధారణఇరుముడికి ముందు సమయంలో జరపడం అత్యంత విశేషం ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల స్వాములు, లక్కర్స్ డబ్బా రాజు, లక్కర్స్ నరేష్,చెక్క రంజిత్, అట్ల రాజు, గోల్కొండ రాజ్ కుమార్, నాగరాజు, లక్కర్సు దేవేందర్, ఎల్,కుమారస్వామి, మాలధరణ స్వాములు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత....



నడి కూడ మే 17 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం చర్లపల్లి జిల్లా పరిషత్ సెకండరీ ప్రభుత్వ పాఠశాల 2000–2001 సంవత్సర%శీ% లో గ్రామం,లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థి రావుల శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణాల వల్ల మృతిచెందగా అప్పటి పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు శీలం దేవేందర్, గౌరు రా%శీ%రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, మీనుగు రాజు, సంగ ఐలయ్య, తదితర తోటి మిత్రులు మృతుడు రావుల శ్రీనివాస్ కూతురు రావుల హరిప్రియ పేరు మీద టి జి బి బ్యాంక్ కు సంబంధించిన 70.000 /- రూపాయల గల ఫిక్స్ డ్ డిపాజిట్ చెక్కును 1000/- రూపాయల నగదును కుటుంబ సభ్యుల సమక్షం లో, స్నేహితుడి కూతురు కు అందజేశారు. అనంతరం తోటి మిత్రులు,మృతుడి కుటుంబ సభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పి అండగా మేముంటామని ధైర్యం చెప్పారు.

# సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





కాజీపేట మే 17 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహానగర పాలక సంస్థ కాజీపేట నగరంలో ని 62వ డివిజన్ హనుమాన్ నగర్ యాదవ నగర్ ఎస్సీ కాలనీ లను కలుపుతూ 40 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనుల కోసం స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ చేస్తున్న అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్య అతిథులుగా విచ్చేసి కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాన్ని ప్రారంభించారు.

మరియు సోమిరెడ్డి గ్రామ ప్రజలు బతుకమ్మ ఆడుకునేందుకు విశాలమైన స్థలం ఉండాలని మహిళలకు బతుకమ్మ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చెరువు పక్కనే ఉన్న స్థలాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి జక్కుల రవీందర్ యాదవ్ చూపించి వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రానున్న బతుకమ్మ పండగ లోపు నిధులు మంజూరు చేయించి సోమిడి చెరువును పునర్ధీకరణ చేసేందుకు పనులను ప్రారంభించుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

అనంతరం కాజీపేట లోని విష్ణుపురి ప్రాంతం నుండి సోమిరెడ్డి బొడ్డురాయి వరకు పరిశీలించి అందుకు కావలసిన 2 కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ వీలైనంత వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, నాయకులు ఆరూరి సాంబయ్య, సిరిల్, మాచర్ల జయాకర్, రఫీ, రవికుమార్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలక్క, బొందియాల్, శివరాం, భైరబోయిన అశోక్, రమేష్, రాము, రాజేష్, ప్రశాంత్, జక్కుల నవీన్, కూకట్ల రమేష్, కవిత, రాజు, భాస్కర్, రజియా, నాగపురి లలిత, సరోజన, సుంచు ప్రవీణ్, రామ్కి, సుదీర్, కుమ్మరి జేజేరావు, సుంచు వేణు, విజయ్, జక్కుల రాజేష్, బుర్ర బాబు, పోగుల రాకేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ జూనియర్ నాయకులు అధికారులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు నిత్య అన్న ప్రసాద వితరణ ...



పరకాల రూరల్ మే 17 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ అంభీర్ మహేందర్ ఆధ్వర్యంలో మాలాధారణ ధరించిన భక్తులకు నిత్య మహా అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుంది. శనివారం పరకాల పట్టణ కేంద్రానికి చెందిన



ప్రముఖ వ్యాపారవేత్త రవితేజ ట్రేడర్స్ మామిడిశెట్టి రవీందర్ సౌజన్య దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కాటూరి జగన్నాథచార్యులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సుదర్శన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన సోద రామకృష్ణ...



నడి కూడ మే 17 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండల కేంద్రానికి చెందిన గోనెల సుదర్శన్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి పార్థివదేహాన్ని పరకాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



దేవరప్పుల మే 17 మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 27, 28, 29వ తేదీల్లో దేవరుప్పుల మండల కేంద్రంలో నిర్వహించే సీపీఎం జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి గడ్డం యాదగిరి అధ్యక్షత వహించగా సింగరపు రమేష్ మాట్లాడారు. మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు జిల్లా వ్యాప్తంగా క్రియా శీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను అంచనా వేస్తూ.. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పోరాటాలు ఉదృతం చేసేందుకు పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇచ్చేందుకు ఈ తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ పదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదని, మతతత్వ విధానాలను, హిందుత్వ భావజాలంపై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల పైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని సింగారపు రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి దాసగాని సుమ ఐలాపురం నరసమ్మ రెడ్డిరాజుల నారాయణ కొప్పుల ఉప్పలయ్య పయ్యావుల బిక్షపతి చింత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ధాన్యం బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా




ఇనుగుర్తి, మే 17, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తికి వెళ్లే ప్రధాన రహదారిలో 150 ధాన్యం బస్తాలతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడిన సంఘటన శనివారం ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారంలో చోటుచేసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ బోడ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలంలోని అజ్మీర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాకు చెందిన వాంకుడోత్ కీరు అనే రైతుకు చెందిన 150 ధాన్యం బస్తాలను పెద్ద నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కేసముద్రం సిద్ధార్థ రైస్ మిల్ కు ట్రాక్టర్ లో తరలిస్తుండగా మార్గం మధ్యలో చిన్న నాగారం గ్రామంలోని వాగుల చింత మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి ట్రాక్టర్ ఇంజన్ పక్కన ఉన్న నీటి గుంతలో బోల్తా పడింది.

# సిపిఐ జిల్లా సమితి రెండవ మహా సభ వాల్ పోస్టర్స్ విడుదల




కాజీపేట మే 17 మేజర్ న్యూస్ (సూర్య) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హనుమకొండ జిల్లా సమితి రెండవ మహా సభలను మే 26 27వ తేదీలలో నిర్వహించనున్నారని ఈ సభలకు సంబంధించిన వాల్ పోస్టర్ని రాజపేట చౌరస్తాలో కాజీపేట మండల సమితి శాఖ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన 100 సంవత్సర పూర్తి చేసుకున్న సందర్భంగా పేదల హక్కుల సాధనకై అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా మహాసభలు జరగడం చాలా సంతోషకరమైన విషయమని హనుమకొండ లోని అనేక ప్రాంతాలలో సిపిఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసి భూ పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని ఇంతటి ఘన చరిత్ర ఉన్న సిపిఐ పార్టీ మహాసభలను ఈనెల 26 27వ తేదీల లో నిర్వహించ తలపెట్టినాము. ఈ మహాసభలకు సిపిఐ పార్టీ ద్వారా లబ్ధి పొందిన ప్రతి పేద బిడ్డ మరో ఇద్దరు పేద వారిని తీసుకొని వచ్చి మహాసభలను కాజీపేట ప్రజలు కార్మిక వర్గాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాజీపేట మండల సమితి కార్యవర్గ సభ్యులు మునియాల బిక్షపతి, కార్యదర్శి మాలోతు శంకర్ నాయక్, సహార్యదర్శి వేల్పుల సారంగపాణి, బరిగల కుమారస్వామి, సిపిఐ సీనియర్ నాయకులు బొట్టు బిక్షపతి, శాఖ కార్యదర్శి రీల్ పూర్ణచందర్, యాకయ్య, సారంగపాణి, ఎల్ల స్వామి, రవీందర్, లక్ష్మి, సాంబలక్ష్మి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన ఉపాధ్యాయుల వృత్యంతర జిల్లాస్థాయి శిక్షణ





మహబూబాబాద్ మే 17 మేజర్ న్యూస్ (సూర్య)నాలుగవ రోజు ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ తరగతికి సంబంధించిన విషయ పరిజ్ఞానం, బోధనా మెలకువలు , డిజిటల్ వనరుల నియోగం, ఆఫ్ డిజిటల్ బోర్డు, కృత్రిమ మేద ,బోధన అభ్యసనము, మదింపులో సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ఎలానో ఈ శిక్షణ ద్వారా నేర్చుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభావంతమైన తరగతి గదులను , సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.జిల్లాలో 3 కెపాసిటీ బుల్డింగ్ ప్రోగ్రామ్ సెంటర్లలో (1.టి జి మోడల్ స్కూల్ అనంతరం 2. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ మహబూబాబాద్3.ఏకశిల స్కూల్ మహబూబాబాద్) విద్యార్థులకు ఆయా విషయాలలో నిర్దేశించబడిన విద్యా ప్రమాణాల సాధనకు ఉపాధ్యాయులు అన్ని రకాలుగా సంసిద్ధతను కలిగి ఉండి , బోధనాభ్యాసన సామాగ్రిని, వివిధ రకాల ప్రణాళికలను తయారుచేసుకొని రాబోయే విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్యను అందించుటకు ఉపాధ్యాయులందరూ కంకణ బద్దలై,వృత్తిని నిబద్ధతతో పని చేయాలని, గుణాత్మక విద్యాసాధనను ఒక నిరంతర కార్యక్రమంగా ఉద్యమస్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్లాలని అందుకు ఉపాధ్యాయులు, నిత్య విద్యార్థిగా ఒక కార్య సాధకుని వలె బోధనాభ్యసన కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని ఉద్ఘాటించారు.5 వ రోజు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించుటకు గాను డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ హై పరిశీలకులుగా సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను వచ్చే విద్యా సంవత్సరంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని, బోధన నైపుణ్యాలను తరగతి గదిలో మేలవించి పిల్లలకు నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధనలో ఉపాధ్యాయులు నిరంతరం కృషిచేసి మహబూబాబాద్ ప్రాంతం అన్ని రంగాల్లో ముందంజలో ఉండే విధంగా ఉపాధ్యాయులందరూ పాటుపడి ప్రతి విద్యార్థి ఆ విద్యా సంవత్సరం అభ్యసించాల్సినటువంటి అభ్యసన సామర్థ్యాలను మైక్రో కాంపిటేన్సిలను సాధించే విధంగా పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీజీ శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ విజయకుమార్ ,ఏ ఎస్ సి సంతోష్ డీసీబీ అసిస్టెంట్ సెక్రటరీ సతీష్,రిసార్స్ పర్సనలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సోమిడి గ్రామంలోని కొన్ని కూడలిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన కాజీపేట సిఐ వై సుధాకర్ రెడ్డి




కాజీపేట మే 17 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం సోమిడి గ్రామం లోని స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ నేను సైతం అనే పోలీస్ ప్రోగ్రాం లో భాగంగా నేరాల నియంత్రణ కోసమై హనుమాన్ జంక్షన్, శివాలయం జంక్షన్ లలో 9 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహత్తర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజీపేట ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. కాజీపేట సీఐ వై సుధాకర్ రెడ్డి ప్రోత్సాహంతో జక్కుల రవీందర్ యాదవ్ సోమిడి గ్రామానికి సీసీ కెమెరాలు వివిధ జంక్షన్ లలో ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కాజీపేట పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేరాల ను నియంత్రించడంలో సిసి కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైనదని, ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీనివలన నేరాలను నియంత్రిచ్చిన వారణమవుతామని, దీనివలన పోలీసులకు సహకరించిన వారు అవుతారని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఎస్సై శివకృష్ణ, నవీన్ సోమిడి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయానికి రెండు వెండి కలశములు సమర్పించిన భక్తుడు




పాలకుర్తి మే 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వెండి రెండు వెండి కలశములు(చెంబులు) భక్తుడు శుక్రవారం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో వినియోగించడానికి వరంగల్ కు చెందిన భక్తుడు అనంతుల రవికుమార్, స్వప్న కుటుంబ సభ్యులు సోమేశ్వర స్వామికి 511 గ్రాముల 500 మిల్లి గ్రామం,లక్ష్మీ నరసింహ స్వామి కి523 గ్రాముల981 మిల్లి గ్రాములు రెండు కలశంలు మొత్తం కలిపి ఒక కేజీ 34 గ్రాములు మొత్తం విలువ రూ1,35,000 గలవెండి కలశాలను ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్,మత్తగజం నాగరాజు,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎమ్మార్వో ప్రత్యేక దృష్టి





ఇనుగుర్తి, మే 17, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలం పరిధిలో ఉన్నటువంటి నాలుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యమును ఇనుగుర్తి మండల పరిధిలో ఉన్నటువంటి శక్తి రైస్ మిల్, శ్రీనివాస్ అగ్రోస్,ముఖుందా మిల్లులకు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను కాంట్రాక్టర్ శ్రీనాథ్ సహకారంతో ఇనుగుర్తి మండల తాహసిల్దార్ కుసుమ రవీందర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు లారీ,డీసీఎం, ట్రాక్టర్ లతో మిల్లులకు తరలిస్తున్నారు.శనివారం రోజున 5000 బస్తాలను మిల్లులకు తరలించారు.కాంటాలు అవ్వని వద్దను త్వరితగతిన కాంటాలు పెట్టించి బస్తాలను మిల్లులకు తరలిస్తామని ఈ విషయంపై రైతులు అధైర్య పడొద్దని ఎమ్మార్వో రవీందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ భషీర్,జూనియర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## అందుబాటులో సబ్సిడీ పై జీలుగ విత్తనాలు. కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్.



కొత్తగూడ మే 17 ( మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం రైతులకు 50% రాయితీపై 30 కేజీలకు బస్తా 2137 రూ.50 పై లకు జీలుగు విత్తనాలు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు. రాయితీపై జీలుగు విత్తనాల కొరకు ఆధార్ కార్డ్ పట్టాదార్ పాస్ పుస్తకం, రెవెన్యూ,అటవీ హక్కు పత్రం జిరాక్స్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పట్టుబడిన ఇసుక వేలం

దేవరుప్పుల మే 17 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఇసుకను సోమవారం (19-05-2025) వేలం వేయనున్నట్లు తహసీల్దార్ ఆడెపు అండాలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఓ ట్రాక్టర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా దేవరుప్పుల మండల పరిధిలో గల వాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ పట్టుకొని ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అట్టి ఇసుకను పోలీస్ స్టేషన్ లో భద్రపరిచారు. నిల్వ ఉంచిన ఒక ట్రాక్టర్ ఇసుకను సోమవారం ఉదయం 11:00 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు తహసీల్దార్ అండాలు తెలిపారు. ఆసక్తి కలిగిన మండల పరిధిలోని సమస్త ప్రజలు వేలంలో పాల్గొని ఇసుకను దక్కించుకోవాలన్నారు. వేలంలో పాల్గొను వారు రూ.2000 డిపాజిట్ చేయవలెనని అధిక ధర పాడిన వ్యక్తికి ఇసుకను అప్పగించబడునని తెలిపారు.

## కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన పంకర్ల కుమారస్వామి




కాజీపేట మ్యాప్ 17 మేజర్ న్యూస్ (సూర్య) భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం( బి ఎన్ ఆర్ కె ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇన్చార్జి పంకర్ల కుమారస్వామి యాదవ్ మరియు తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ( పి ఎఫ్ టి యు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొత్తగా వచ్చిన కాజీపేట (ఏసిపి) అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం.








## సీఎంఆర్ఎఫ్ పేరునే మార్చిన మండల నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణుయాదవ్.

కొత్తగూడ, మే 17 (మేజర్ న్యూస్ (సూర్య) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను దుర్వినియోగం చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయన మాట్లాడుతూ. బినామీ వ్యక్తుల పేర్లతో ఇలాంటి పనులు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ఒకపక్క అసలే డబ్బులు లేవని చెపుతుంటే ఆ పార్టీ నాయకులే మరోపక్క ముఖ్య మంత్రి సహాయానిది నుండి వచ్చిన చెక్కులను చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ గా ఉన్న పేరును కాంగ్రెస్ మండల రిలీఫ్ ఫండ్ గా మలుచుకొని మండల నాయకులకే చెందే విధంగా ఇక్కడ నాయకులు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ప్రతి పేదవానికి అందజేశామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో సీతక్క సైన్యంగా తిరుగుతున్న నాయకులు కమిషన్ల కోసం కక్కృతి పడుతున్నారు. పేద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపై మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్ లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు. అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి 5000 ఇచ్చి 40 వేల రూపాయలు నాకు తెలియకుండా కొట్టేసాడని ఆరోపించాడు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే గిరిజనులతో కలిసి మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు. అదే విధంగా నాసిరకం పనులు చేసి బిల్లు దోచుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కు కలిసి నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు. ఇలాంటి పనులు చేస్తున్న నాయకులను వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్, మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, భూపతి తిరుపతి,అజ్మీర రవి నాయక్, సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి,మండల ముఖ్య నాయకులు గజ్జి రామన్న,దానం నారాయణ, దానం వెంకన్న, గజ్జి యాదగిరి, గుగులోత్ శ్రీను, సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా ఉంటా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట, మే 17, మేజర్ న్యూస్ సూర్య,కాజీపేట ట్రైసిటీ ఆటో యూనియన్ సభ్యులు శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ను ఘన సన్మానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఏ సమస్య వచ్చినా నా దగ్గరికి రండి మీ అందరికీ అండగా నేను ఉంటానని ఎమ్మెల్యే ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాజీపేట ట్రైసిటీ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మైసరపు సిరిల్ లారెన్స్,ముఖ్య సలహాదారుడు సిల్వేరు విజయభాస్కర్, అధ్యక్షులు గడప శ్రీనివాస్, కోశాధికారి జైరిపోతుల వెంకటేశ్వర్లు,.ఎర్ర రాజేష్, లడ్డు రాజు, పప్పుల గోవర్ధన్ గుణరాజు గొడుగు కేశవులు, పైడన్న, అందం రవి అందం శ్రీనివాస్,సారయ్య, బస్కే సురేష్,భూక్య వెంకటేష్ ఎర్ర గణేష్,ముచ్చు మహేష్, పైడిపాక తిరుపతి బండి శ్రీనివాస్,47 డివిజన్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమారస్వామి, సల్లూరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌరం బెన్నీకి ఘన నివాళులు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్




వరంగల్ టౌన్, మే 17, మేజర్ న్యూస్ సూర్య,నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సౌరం రాజు తండ్రి బెన్నీ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి గ్రామం లోని సమాది దగ్గర మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్ వెళ్లి పూలమాల వేసి కొవ్వొత్తులతో వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ బెన్నీ మరణం తీరని లోటు అని అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, సౌరం దేవదాస్, సౌరం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు